Reg. No. 1118. 315870

విడివత్రిక అణ్ణర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Monday, 13-12-1943 No. 213

ఉద్యోగాలలో ఆంధ్రులకు జరుగుచున్న అన్యాయము

గవర్నరుకు ఆంధ్రమహాసభ రాయబారుల విజ్ఞప్తి

రాయలసీమ ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్య మివ్వవలెనను కోరిక

చెన్నపురి, డిసెంబరు 13:—

సర్ విజయ, పుయ్యూరు కుమారరాజా, తిమ్మప్పశ్రేష్ఠి, శ్రీమతి కడప రామసుబ్బమ్మ, చుండూరి రత్నమ్మ, ప్రతాపగిరి వెంకట సుబ్బారావు, నరసింహదేవర సత్యనారాయణ, శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారలు ఆంధ్రమహాసభ తరఫున మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారిని ఇవాళ వుదయం 11 గంటలకు ఫోర్టుసెంటు జార్జిభవనములో సందర్శించి ఈ క్రింది విజ్ఞప్తిని సమర్పించిరి.

ఆంధ్ర రాష్ట్రము

బాధ్యతాయుత ప్రభుత్వం అభివృద్ధి చెందటకు ప్రభుత్వపరిపాలన అంతా దేశభాషలోనే జరగడం అవసరం. ఈ దృష్టితో మూచిన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం రాజకీయంగ అవసరమని యుద్ధ కార్యాలయకూడ ఎంతో లాభకరమని స్వవమనును. యుద్ధసమయంలో ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి పూనుకోవడం కొంత కష్టమైనప్పటికి ఇంతకాలమునుండి ఆంధ్రులు తెలుపుచున్న కోరిక న్యాయసమ్మతమైన కనుటచే ఈవిషయమై వెంటనే పని ప్రారంభించుట ధర్మమని సూచించుచున్నాము.

ఆంధ్రజిల్లాలకు ప్రత్యేకపు బడ్జెటు

ఆంధ్రజిల్లాలకు ప్రత్యేకముగ ఒక సెక్రటేరియటు, లెజిస్లేటివ్ బోర్డు, హైకోర్టున ఏర్పరుచువలెననియు ఆంధ్రజిల్లాల ఆదాయ వ్యయములను విడతీయవలయు నని యు ఎంతో కాలమునుండి ఆంధ్రమహాసభవారు కోరుచుండిరి. కాని ఇంతపని చేయుటకు తగినంత సిబ్బందిలేదనియు, కాకితంకొరత వల్ల ఈ పని సుసాధ్యంకాదనియు ప్రభుత్వవారు చెప్పుచున్నారు. తెలుగు జిల్లాలకై వచ్చు ఆదాయము ఆ జిల్లాలకు అను ఖర్చులు లెక్కయూచిన సులభంగ ఒక కోటి రూపాయలు నిలవ ఏర్పడునని చెప్పవచ్చును. ఈ నిలవ ఆంధ్రజిల్లాల ఉపయోగార్థమై వ్యయమగుటలేదు. ఈనిలవ మొత్తమును ఆంధ్రజిల్లాలకిన్యాయపరచిన ఎన్నడో రాయలసీమలో క్షామమేర్పడి పండుటకై తగు నీతివసతులను నిర్మింపవీలై యుండెడిది.

అంతేకాక ఆంధ్రరాష్ట్రి సరిహద్దుల నిర్ణయమునకు ప్రభుత్వమువారు ఒకవిచారణ సంఘము నేర్పరచి ఇందుకు సంబంధించిన కార్యకలాపమంతయు ముగించుట ఉచితమని సూచించుచున్నాము.

రాయలసీమ

రాయలసీమ ఆర్థికాభివృద్ధికి అవసరమగు పనులను ముందు సాగింప ప్రభుత్వం పూనుకొనవలెనని బల్లారిసమావేశంలో ఆంధ్రమహాసభ మరొక తీర్మానం గావించిరి. యుద్ధకాలంలో పెద్దప్రాజెక్టులు ప్రారంభించడం సాధ్యమైనకార్యంగాదని ప్రభుత్వంవారు చెప్పుచున్నారు. కాని క్షామనివారణ కార్యాలు జరపడం ప్రభుత్వంవారి ముఖ్య విధి యని విజ్ఞప్తిచేయుచున్నాము. తుంగభద్రప్రాజెక్టు అల్లుంచికుముద్వతి, పెన్నార మొదలగు చిన్నప్రాజెక్టులను ప్రభుత్వము ప్రారంభింపవచ్చును. ఏమైనప్పటికి కూటి సమస్యకు రాయలసీమవాసులకు ఏర్పడిన కొరతను తొలగించుటకై అన్ని విధముల త్వరలో పనులుసాగించడం ప్రభుత్వంవారి ధర్మం.

రాయలసీమలో చిన్న పరిశ్రమల అభివృద్ధిపరచుటకెంతో సౌకర్యము లున్నవి. ఖద్దరు చేనేత పరిశ్రమలకు ప్రభుత్వంవారు ధనసహాయం చేసి ప్రోత్సాహమివ్వవచ్చును. రాయలసీమలో చేతికాకితం పరిశ్రమకు చక్కని అవకాశాలున్నవి. ఇట్టి చిన్నపరిశ్రమల అభివృద్ధికై ప్రభుత్వంవారు నిపుణులనుయొక్కయు అనధికారులయొక్కయు సహాయంతో సమగ్రమగు ఒక ప్రణాళిక తయారుచేయవలయునని కోరుచున్నాము.

ఆంధ్రవేపరుమిల్సు

బొగ్గులేదను కారణంవల్ల రాజమహేంద్రవరంలోని ఆంధ్రవేపరుమిల్సు మూసివేయబడినవి. ఇది చాలవిచారకరమగు విషయము. ఇప్పటికి ఈ పరిశ్రమకు దాదాపు 40 లక్షలధనం పెట్టుబడిక్రింద పెట్టబడినది.

ఉద్యోగములలో ఆంధ్రుల కన్యాయం

రెండుకోట్ల జనాభాగల ఆంధ్రులకు జనసంఖ్యకు అనుగుణ్యముగ ఉద్యోగములలో న్యాయము జరుగుటలేదు. ప్రభుత్వమువారు అర్థసాలుకు ప్రచురించు సివిల్ ఉద్యోగుల జాబితాలోని సంఖ్యలనాధారము జేసుకొని యే మా సంఖ్యలనిట ఉదహరించుచున్నాము. 220 మంది ఐ. సి. ఎస్. వుద్యోగములలో 9 లేక 10 మంది మాత్రమే ఆంధ్రులు. మద్రాసు సివిల్ సర్వీసులోని 106 గురు వుద్యోగులలో 32 మాత్రమే తెలుగువారు. 15 గురు ఆక్టింగు డిప్యూటీ కలెక్టర్లలో ముగ్గురు మాత్రమే ఆంధ్రులు. ఎక్సైజు సర్వీ

3-వ పేజీ చూడుడు.

మద్రాసు గవర్నరుగారి సానుభూతి ప్రకటన

ఆంధ్రమహాసభ రాయబారుల విజ్ఞప్తికి ప్రత్యుత్తరం

మదరాసు డిసెంబరు 13:—

సర్ విజయగారి నాయకత్వమున నేడు గవర్నరుగారిని ఆంధ్రమహాసభ రాయబారులువారు దర్శించి విన్నపమును దాఖలు చేసిరి. గవర్నరుగారు అర్ధగంటసేపు శ్రద్ధగా విని, అన్ని విషయములను సానుభూతితో ఆలోచింతుమనిరి.

ఆంధ్రరాష్ట్రము, ఆంధ్రబడ్జటు వేరు చేయుట ఉద్యోగములందు ఆంధ్రులకు తగిన ప్రాతినిధ్య మిచ్చుట గూర్చి యుద్ధ సమయంలో ఏమిచేయ వీలులేదని యిదివరకే చెప్పియున్నారు. యిపుడు దానిగూర్చి శ్రద్ధవహించక తప్పదని రాయబారులకు చెప్పగ, సెక్రటారియటు శిబ్బందికి చాలపనిగానుండి, అయినను రాష్ట్రాభ్యుదయగూర్చిన సంఖ్యలు తయారుచేయుంటకు ప్రయత్నించెదమని చెప్పినట్లు తెలియుచున్నది.

తుంగభద్ర ప్రాజెక్టు

తుంగభద్రప్రాజెక్టుగూర్చి రాష్ట్రప్రభుత్వంవారు, కేంద్రప్రభుత్వంవారుకూడ ఎక్కువ శ్రద్ధవహించుచున్నారనియు, అడ్వైజరు రామమూర్తిగారు చాలపట్టుదలతో నున్నారనియు, ప్రాజెక్టు ప్రారంభం యుద్ధం ముగిసేలోగా జరుగకపోయినా త్వరితముగ చేయవలసిన పనులన్ని త్వరత్వరగ జరిపించుటకు ఎంతకృషిచేయాలో అంతయు చేయబడుననియు గవర్నరుగారు నిలిపిరట్లు తెలియుచున్నది.

కరవు ప్రాంతములందు చిన్న కుళాయద్వారా మరికొంత చిన్నప్రాజెక్టులు యుద్ధం ముగిసే కరకు పేచి యుండక, వెంటనే పనిజరుపబడునని రి. అచట పరిశ్రమల కగు ధన సహాయం చేయబడునని రి.

కోఆపరేటివు బ్యాంకు ప్రత్యేకంగా ఆంధ్రప్రాంతాల కొక అపెక్సుబ్యాంకు స్థాపించుటగూర్చి, హిందూధర్మాదాయము లబోర్డు విభజించుటగూర్చి, ప్రత్యేకకేడెటు స్థానం యేర్పాటు చేయుటగూర్చి, పేపరుమిల్సు తిరిగి పనిచేయించుటగూర్చి, యిందుకొన్ని కేంద్రప్రభుత్వమునకు సంబంధించిన వయినను, తోడు చేయదలచినసహాయం మంతయు చేయుదుమనిరి.

శిస్తు రెమిషను

శ్రీకాకుళం ప్రాంతమందు తుపాను నష్టంగూర్చి రాయబారు లడ్డే ఆందోళన పడనవసరం లేదనియు, బెంగాలువంటి దుర్భిక్షపరిస్థితి లేకుండాచేయవలసిన సహాయమంతా ప్రభుత్వంవారు చేయుదురనియు, శిస్తు రెమిషనులు ఒసంగబడుననియు, యితర విధమగు సహాయమంతయు అధికారులు చేయుదురనియు గవర్నరుగారు చెప్పినట్లు తెలియుచున్నది.

బ్రాహ్మణాదిశిక్షల సహాయానికి ప్రత్యేకోద్యోగిని నియమించి తగు యేర్పాటులు చేయుచున్నామని చెప్పిరి.

రాయబారులు కృతజ్ఞత తెలిపివచ్చిరి.

గండికోటప్రాజెక్టు

కడపజిల్లాలోని గండికోట ప్రాజెక్టును సత్వరమే ప్రభుత్వము శ్రద్ధవహించి పని చేయవలె నని శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు గవర్నరుగారిని కోరినారు. గవర్నరు ఈవిషయమై శ్రద్ధవహించి సాధ్యమైనంత త్వరలో తీర్తిచేస్తామని చెప్పిరి.

రాజమండ్రి, బెజవాడ, బందరులలో ఏ. ఆర్. పి. రద్దు

బెజవాడ, డిసెంబరు 13:—

రాజమండ్రి, బెజవాడ, బందరు పట్టణాలకు అంతగా భయం లేక పోవడంవల్ల మార్చి 1 వ తేదీనుంచి ఎ. ఆర్. పి. సిబ్బందిని రద్దుచేస్తూ ప్రభుత్వం వుత్తర్వు చేశారని తెలుస్తోంది. కాకినాడ, విశాఖపట్నములలో సిబ్బందిని పెంచుతారు. బెజవాడలోని మద్రాసు ఫైరుసర్వీసు సిబ్బందిని గూడా తగ్గించి, నామమాత్రంగా వుంచుతారట.

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Monday, 13-12-1943 No. 213

పూర్ణమగు స్వతంత్ర సుఖజీవితం జాతీయవిద్య ముఖ్యోద్దేశంగ వుండవలెను

భారత పునర్నిర్మాణానికి సమగ్రమగు విద్యావిధానం అవసరం

అంతర్విశ్వవిద్యాలయాల మండలిసభలో సర్ రాధాకృష్ణనుగారి అధ్యక్షప్రసంగం

హైదరాబాదు (నైజాం) 13.—

భారతదేశము భవిష్యత్ప్రపంచ వ్యవస్థయందు గౌరవస్థానమును పొందగల్గుటకు భారతదేశములోని విద్యావిధానమును గూర్చియే ముఖ్యముగా శ్రద్ధవహింపవలెనని నిన్న హైదరాబాదులో సమావేశమైన అంతరశ్వవిద్యాలయమండలి సమావేశమునకు అధ్యక్షతవహించిన సర్ యస్. రాధాకృష్ణనుగారు చెప్పిరి.

తమ ఉపన్యాసంలో వారింకను ఇట్లు చెప్పిరి:—

భవిష్యదభివృద్ధికంతకును విద్యాసమస్యయే మూలకందమైన సమస్యయైయున్నది. భారతదేశములోని విద్యావ్యాప్తిగూర్చి దీర్ఘదృష్టితో దూరాలోచనతో ఒక విధానమును నిర్ణయించుటకు శ్రద్ధవహింపకపోవుట బ్రిటిషువారి సహజలక్షణముగా ఉంది. ఇతర వ్యవహారాలలోకూడా వారు ఇంతే-దూరదృష్టితో ఏదో ఆలోచించరు. భారతజాతికంతటికిను వర్తించెడి అఖిలభారతి జాతీయవిద్యావిధానము సూత్రములను కొన్నింటిని నిర్వచించుటకొక ప్రయత్నం జరిగెను.

జాతీయవిద్యా స్వరూపం

జాతీయవిద్యావిధానం అంటే మనజాతిని మనము పొగడుకొనుచు ఆత్మస్తుతిని సాధకంచేస్తూ, పరజాతులను తృణీకరిస్తూ పరనిందను సాధకం చేయడం కాదు. జాతి మత కుల విచక్షణలేకుండా, యావద్భారతజాతిలోని స్త్రీలకు పురుషులకు అందరికి విద్యాదానము చేసి వారి పూర్ణమగు స్వాతంత్ర్య సుఖజీవనమును అనువించునట్లు ఒక ప్రణాళిక తయారుచేయవలెను.

సార్జంటు నివేదికసూచనలు

జాన్ సార్జంటుగారు యుద్ధానంతర విద్యావిధాన పునర్నిర్మాణ ప్రణాళిక నొకదానిని ప్రకటించారు. వారుచేసిన క్రమము భారతీయ లందరును కృతజ్ఞతా వందనము లర్పించవలసి యున్నది. వీరు సూచించిన విద్యావిధాన పద్ధతులను మనదేశములో జాతీయ ప్రభుత్వ మేర్పడితే ధైర్యసాహసములతో అనుసరించి అమలు పరచగలరు. ఈ విధానమును అమలు పరచుటకు 818 కోట్ల రూపాయలు ఖర్చు అగును కాని 50 ఏండ్లకు యీ విద్యాప్రణాళిక పూర్తిగ అమలులోనికి రాగలదు. కనుక అప్పటికి దేశంలోని వ్యవసాయమున్ను పరిశ్రమలున్ను చాలా అభివృద్ధిపొంది దేశములోని సంపదకూడా వృద్ధికాగలదు. 40 కోట్ల జనాభాగల యింత రాజ్యానికి అన్ని సంవత్సరాలలో నెరవేరే యీ విద్యావిధానమున కయ్యెడి యీ ఖర్చు మొత్తము విపరీతమైనదికాదు.

దేశములోని వివిధ విశ్వవిద్యాలయాలందు ప్రత్యేకంగా అభిమానంగా నేర్పబడే ప్రత్యేక శాస్త్రాలకు శాస్త్రబోధనలు ఉండగలవు. కనుక, ఒక్కటేశాస్త్రవిషయంలో పెక్కు విశ్వవిద్యాలయాలు ప్రత్యేక పరిశోధనలను బోధనాశిక్షణలను ఏర్పాటుచేయుటవల్ల శక్తి సామర్థ్యములు వ్యర్థ వినియోగము కాగలదనియు నేర్పేగ విశ్వవిద్యాలయములు నేర్పెడి వివిధశాస్త్రములు పరస్పరాక్రాంతము కాకుండచూడవలెననియు, అట్టి ఆజమాయిషీ చేయుచుండుటకై వివిధ విశ్వవిద్యాలయములకు ఒకకమిటీ ఉండాలని సార్జెంటుగారి ప్రణాళికలో సూచించారు. కాని, ప్రస్తుతం అమలులోనున్న యీ అంతర్విశ్వవిద్యాలయ పరిపాలకవర్గమండలికే ఒక స్థిరమైన ఉద్యోగీయ సిబ్బందిని ఏర్పాటుచేసి దీనిని అట్టి ఆజ

2-వ పేజీ చూడుడు.

ఇండియా సరిహద్దులు సురక్షితములు

భారత సర్వసేనాని రేడియోప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 12:—

'ఇండియా సరిహద్దులన్నిటిలోనూ మారక్షణలను చాలా కట్టుదిట్టం చేశాము. దండయాత్రకు కావలసిన సమరసన్నాహం యావత్తూ సిద్ధంచేశాము. ఏర్పాట్లు కిందట ఇలాంటిపని అసంభవంగా తోచేది.' అంటూ భారతసర్వసేనాని ఆకిన్ లెక్కగారు రేడియోద్వారా ప్రసంగిస్తూ అన్నారు. ఇండియా సంరక్షణలను గురించి విపులంగా చెప్పిన మీదట, జపాను భూమిమీదుగా గాని, సముద్రంమీదుగాగాని, ఆకాశంనించిగాని ఇండియామీదికి దండెత్తితరావటాని కిప్పుడు తగినబలంకలిగి వుండలేదనిన్నీ, నిరుడు వారి కలాంటి సామర్థ్యంవుంటే వుండవచ్చునేమోగాని, ప్రస్తుతంమాత్రం అసంభవమనీ, మిత్రసమరసన్నాహానికి భారతీయులు తోడ్పడటం అవసరమనీ సర్వసేనాని హెచ్చరించాడు.

ప్రజాభిప్రాయం వ్యక్తంకావటానికి ఆటంకం

చెన్నపురి, డిసెంబరు 13:—

చిత్తూరు, కడప, ఉ॥ ఆర్కాటు, సేలం జిల్లాలలో కాంగ్రెసువారు గాని, కాంగ్రెస అభిమానులుగాని బహిరంగ సభలు జరుపరాదను ఉత్తర్వు అమలు జరుగుచున్నది. అందువల్ల మద్యనిషేధ పురద్దుగ ఖండిస్తూ ప్రజాభిప్రాయ ఏ విధమగువిధమున వ్యక్తమగుటకు అవకాశము లేకున్నది. ఈ విషయమై ఆ జిల్లాలయందు కొందరు పెద్దలు సభల జరుపుకొనుటకు అధికారుల అనుమతికై వ్రాసిరనియూ, ఇంతవర కెట్టి సమాధానమూ రాలేదనియూ తెలియుచున్నది.

అన్ని రాష్ట్రాలలో ఆహార ధాన్యాలకు ధరల నిర్ణయం

కేంద్రప్రభుత్వ సూచనకు పంజాబుప్రభుత్వం అంగీకారం

లాహోరు, డిశంబరు 12:—

ఇండియాప్రభుత్వం సూచనల ననుసరించి ధరలకంట్రోలు, శేషనింగు విషయమై పంజాబు ప్రభుత్వమువారు తమ నిర్ణయములను వివరించుచు పంజాబు ప్రభుత్వంవారీ ప్రకటన గావించిరి.

భారతదేశముయొక్క ఆహార సప్లయిల విషయమై పంజాబు ప్రభుత్వమువారు చాలకాలమునుండియు శ్రద్ధగా పాటించుచుండిరి. నేటికను, ధాన్యము కొరవగానున్న రాష్ట్రములకును ఆహారపదార్థములను సరఫరా చేయుటకు వారు సర్వవిధములతో దృఢపడిరి. ఈ ప్రయత్నములు చాలావరకు జయప్రదమయ్యెను. రయితుకు సరసమైన ప్రతిఫలము లభించునట్లుచేయుచు, ధాన్యమును వినియోగించు వారికాధాన్యమును సరసమైనవెలకు లభించునట్లు చూచుట ప్రభుత్వోద్దేశ్యమై యుండెను. ఆహారధాన్యములు గరిష్టధర నిర్ణయించుట ఉచితమా కాదా యను విషయము పంజాబునందుమాత్రము గాక యితర రాష్ట్రములందును చాలసార్లు విచారింపబడియుండెను. గరిష్టధర నిర్ణయించు పద్ధతికి పంజాబుప్రభుత్వమువారు ప్రతికూలముగనుండినందువలన అందరికి తెలిసియేయున్నది ఇతర పద్ధతులు వలంబించుటకు గల కారణములను గూడ వారు తెలిపియుండిరి. పంజాబు లెజిస్లేటివ్ అసెంబ్లీవారు దాదాపు ఏకగ్రీవముగా ప్రకటించిన అభిప్రాయమును అంగీకరింపవలెయుటకు మేము సర్వశక్తులను వినియోగించితిమి కాని మేము చెప్పినమాట నెగ్గలేదు.

రాజప్రతినిధితో చర్చ

ఇటీవల మేమీ విషయమును రాజప్రతినిధితో స్వయముగా చర్చింపగా యుద్ధము జరుగుచుండుటవల్లను, బెంగాలు మున్నగు ప్రాంతములలో కరువేర్పడుట వల్లను భారతదేశ మంతటికిని ఒకే విధానముండవలసిన అవసరమని తన సలహాదార్లు ఉద్దేశ్యపడుదురు, ప్రస్తుత దుస్థితిని తొలగించుటకు ధరల కంట్రోలు ఒక్కటే మార్గమని ఇండియా ప్రభుత్వ నిశ్చితాభిప్రాయమనియు ఆయన చెప్పెను. రాజప్రతినిధి యిట్లు సలహా చెప్పుటచేత, రాష్ట్రమునందలి రాజకీయ ఆర్థిక స్థితిగతులలో మార్పేమియు లేకపోయినను, ఈ సలహాను ప్రభుత్వమువారంగీకరింపవలసిన వారైరి. ఇప్పుడు కేంద్రప్రభుత్వమువారి విధానము జయప్రదమగుటకు పంజాబు ప్రభుత్వము సర్వవిధముల కోడ్పడును. ఇందుకు ప్రజలుగూడ తోడ్పడవలెను. ధాన్యము పండించువారికి సరసమైన ప్రతిఫలము లభించునట్లును, ధాన్యము వినియోగించువారికి సరసమైన వెలకు ధాన్యము లభించుటకును ప్రభుత్వమువారు ప్రయత్నింతురు.

2-వ పేజీ చూడుడు.

నిరసనసభకు శాసన సభ్యుల సమావేశం

శ్రీ సాంబమూర్తిగారి అధ్యక్షత

చెన్నపురి, డిశంబరు 13:—

మద్యనిషేధాన్ని రద్దుచేస్తూ మద్రాసు ప్రభుత్వం గావించిన చర్యను గర్హించటానికి శాసనసభ్యుల సమావేశము డిసెంబరు 26 వ తేదీన మద్రాసులో జరుగనున్నది. మద్రాసు అసెంబ్లీ మాజీ స్పీకరు శ్రీ బులుసు సాంబమూర్తిగారు దీనికి అధ్యక్షత వహించెదరనీ, మాజీ ప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారిగారు సభలో ప్రసంగించెదరనియూ తెలియుచున్నది.

శ్రీ కోటిరెడ్డిగారి విడుదల

మదరాసు, డిశంబరు 13:—

శ్రీ కె. కోటిరెడ్డి ఎం. ఎల్. ఎ. గారు విడుదల చేయబడినట్లు మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువులు జారీచేసిరి.

కోటిరెడ్డిగారు అమరావతి జయిలునుండి ప్రస్తుతం పెరోలుమీద విడుదలయి యున్నారు. పెరోలుకాలం ముగిసి నేడే వారు తిరిగి అమరావతి ప్రయాణం కావలసియుండెను.

లంచపు కేసుల విచారణ

మదరాసు, డిశంబరు 13:—

ఇండియా ప్రభుత్వంవారు నియమించిన అంటి కరప్షను ట్రిబ్యునలు రా॥ సా॥ ఎస్. జి. ఎస్. ఆచార్య లియోకు వెయిటు లేఖర్నలు కాటేటుగారు నేడు హైకోర్టులో రెండు కేసులు విచారించిరి. కాట్పాడి రైల్వే స్టేషనుమాస్టరు వీరస్వామి, గుడ్సుక్లార్కు కన్నయ్య వాగనులిచ్చుటకు డబ్బుతీసుకొనిరని గల కేసులు విచారించిరి. రేపు తిరిగి విచారణ జరుగును.

ఎస్. సి. రాయి చౌదరిగారు ప్రాసిక్యూషను తరఫునను, న్యూజెంటుగ్రాంటు, కస్తూరి శేషగిరిరావుగార్లు ముద్దాయిల తరఫున వాదించిరి.

రాజమండ్రిలో కవిరాజహంసలకు సన్మానం

రాజమహేంద్రవరము, డిశంబరు 12:—

కవిరాజహంస శ్రీ వేంకట పార్వతీశ్వర కవుల షష్టిపూర్తి మహోత్సవము నేటి సాయంకాలము అమృతటాకీసులో శ్రీ కొంతి వెంకటరామమూర్తిపంతులుగారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరిగెను.

సభకు కవిసార్వభౌమ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు, శ్రీయుతులగు తెలికిచర్ల వెంకటరత్నం, తిల్లాపద్మల శివశంకరశాస్త్రి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, ప్రయాగ వెంకట్రామశాస్త్రి, మల్లవిరపు విశ్వేశ్వరరావు, పైడిమర్రి రామచంద్రరావు, క్రొవ్విడి శాస్త్రి పతి మొదలగుకవులు వేదుల సత్యనారాయణశాస్త్రి, నోరి నరసింహశాస్త్రి, నాదిలాల సోమయాజులు పాలనుమ్మి పద్మరాజుగార్లు శ్రీయుతులగు బులుసు సాంబమూర్తి, పైడా వెంకటనారాయణగారు జిల్లాకలక్టరు రావు సాహెబు యస్. రాఘవేంద్రరావుగారు ఇంకను అనేకమంది ప్రముఖులు సభను అలంకరించిరి.

సభాభవనద్వారమున శ్రీరామమూర్తిగారిని స్వచ్ఛందసేవకులు స్వాగతమిచ్చిరి. శ్రీ పయిడిస్వామిగారి సన్నాయి మేళముతో సభ ప్రారంభమయ్యెను. తరువాత పండితులు సామవేదమును పాడి కవులను ఆశీర్వదించిరి.

స్వాగతోపన్యాసం

ఆహ్వానసంఘాధ్యక్షులగు బ్రహ్మశ్రీ బిలకమూర్తి లక్ష్మీనరసింహంపంతులుగారు సభకు అనారోగ్యముగా నుండుటచే రాజాలక పోయినారు. వారుపంపిన ఈక్రింది ఉపన్యాసమును శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు చదివిరి.

భారతీనికేతన మని చెప్పదగిన ఈ నగరరాజమందు కవిపండిత సమ్మానములు పెక్కులు జరిగెను. అందు గొన్నిటి పేర్కొనియెద. క్రీస్తుశకము 1908 సంవత్సరమునకు సరియైన కీలకసంవత్సరము వైతరుసమున శ్రీ పీఠికలింగకవికి షష్టిపూర్తి యైనది. తరువాత 1928 సంవత్సరమునకు సరియైన ప్రభవసంవత్సరమున, అనగా డనైన నాడుగూడ షష్టిపూర్తి జరిగినది.

తరువాత 1932 సంవత్సరమున మహామహోపాధ్యాయ శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రిగారికి కవిగండపెండేర ప్రధాన మహోత్సవము గౌతమీ గ్రంథాలయ ప్రాంగణములో జరిగెను.

పిమ్మట వడ్డాది సుబ్బరాయకవికి పురమందిరమున గొప్ప సభజేసి వసురాయనికి సూక్తిసుధానిధియను బిరుద మిచ్చి గౌరవించిరి.

ఆటుతరువాత "జాషువ" కవిని మ్యూజియము హాలులో సభజేసి సమ్మానించిరి.

అనంతరము 1938 సంవత్సరము డిశంబరులో గిడుగు వెంకటరామమూర్తిగారి సన్మానసభ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో జరిగెను.

తరువాత కొన్నాళ్ళకు శతావధాని జళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారికి శ్రీ చెరుకువాడ వెంకట్రామయ్య ప్రభృతులు సమ్మానసభ జేసిరి.

1941 సంవత్సరమున శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి సమ్మానసభ జరిగెను.

ఆ సంవత్సరమునందే మధురకవి నాళము కృష్ణారావుగారికి షష్టిపూర్తి సభజరిగెను.

1942 సంవత్సరమున భావకవిశేఖరులైన శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారికి గొప్ప సమ్మానసభ జరిగెను.

ఒకానొకప్పుడు మార్గవశమున నీయూరు వచ్చిన జనమంచి శేషాద్రిశర్మగారికి సమ్మాన సభ హిందూ సమాజావరణలో జరిగెను.

ఆంధ్రచారిత్రక పరిశోధక సంఘమువారు శ్రీ జయంతి రామయ్యపంతులుగారికి లేయింగు కాలేజిహాలులో సమ్మానసభ జేసిరి.

1937 సంవత్సరమున శ్రీ వడ్డాది సుబ్బరాయుడుగారికి సహస్రమాస జీవితోత్సవము జరిగెను. అప్పుడు వారికి వెండిఫలకముమీద సభినందనపత్రము చెక్కించి సమర్పింపబడెను.

ఇక నేటిమహోత్సవ కథానాయకులైన శ్రీ వేంకట పార్వతీశ్వరకవులను గురించి-

4-వ పేజీ చూడుడు.



తోటవిత్తనములు

12 వ్యాపారపు పూలతోటలు ... ... రు. 1-8-0
" " ఇంగ్లీషు కూరలవిత్తనములు రు. 3-0-0
" " యింగ్లీషు కూరలవిత్తనములు రు. 1-8-0
" రకాలు చెండ్ల మొక్కలు ... ... రు. 6-0-0
" రకాల రోజాలు ... ... రు. 6-0-0
" రకాల బటనుమొక్కలు ... ... రు. 6-0-0

ఎం. వీరప్ప అండ్ సన్స్,
సీడ్స్, బెంగుళూరు 2వి.

అమ్మకము

మద్రాసు, పట్లయి కంట్రోలుకు గారి యిన్ట్రిక్సన్ క్రింద, పైలుకుపైగా మించిన గజాలు, ట్రిపుల్ టర్పెంటుగుడ్డ, డక్ కాటన్ బరువుగల తెలికది, ముజారి లైట్, కాకి బోమతేరలు, పగ్రీగుడ్డ, లైట్ కాటన్ టేపులు, గన్నీబ్యాగులు, హెచ్ సెయిట్ గుడ్డ (సి.అండ్ యి రకము) వగైరాలు 1943 ఫసలీ రము, డిశంబరు 20వ తేదీ, సోమవారము ఉదయము 11 గంటలకు మద్రాసు, మౌంటురోడు, ఆర్టిస్టెన్సు క్లోతింగ్ ఫ్యాక్టరీయందు గవర్నమెంటు అక్షనీరు లయిన మెసర్సు చారి అండ్ కో వారినేత అమ్మబడును.

సుప్రసిద్ధ
ఆయుర్వేదౌషధములు

ఆరోగ్యకరము:—సెగ సవాయి వ్యాధులకు
ఆనందకరము:—బలహీనత, సమస్త వ్యాధులకు
పనికరము:—సమస్త క్రుశనష్టములకు
రక్షణకరము:—చర్మవ్యాధులు, రక్తవ్యాధులు
ప్రదరోపశమము:—స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు
N.B. ఇవి గాక ఇంకను మా వద్ద 250 రకముల మందులు మా వైద్యగ్రంథములు కలవు.
వలయువారు:—
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి.

ఫ్యాన్సీ లివర్ రిస్టు వాచి
రూ. 13/15/-

నమ్మదగిన కైమువుతు, 5 సంవత్సరాల గ్యారంటీ క్రోమియంతేలు రూ. 13/15/- శిష్టమైనది. రూ. 14/8/- 10 సంవత్సరాల గ్యారంటీగల రోల్డుగోల్డు స్టీలెడ్, 6 రాయులు గలది రూ. 16-8-0 స్త్రీల సైజుది రు. 18-14-0 పోస్టేజి 0-12-0 ఇంకను గడియారాలు ఒకేసారి కావలవారికి పోస్టేజి ఉచితం. ఒక ఫొటోగ్రాఫరు బయోస్కోపు, ఒక ఫౌంటెన్‌పెన్, ప్రతి ఆర్డరుతో ఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి.
CALCUTTA CLOCK CO. (Sec 396 D) Post Box No. 12203. Calcutta.

నియో-వరోల్
శరీరాన్ని, నరాలను బలపరచును. ఆకలి హెచ్చించి జీర్ణశక్తి వృద్ధిపరచును. శక్తిరంగా బలమిచ్చి, బలహీనతలు పూర్తిగా తీసివేయు టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందించి, రోగికి మునుపటి కంటె మెరుగైన పూర్వపు స్థితిని చేకూర్చును. (1)
RAYMANN LABORATORIES, Post Box No. 12210, Calcutta.
సోలిడిస్ట్రిబ్యూటర్లు: లీవరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

ఇదే బాలుడు ఆరునెలలక్రితం
కడుపులో దాగుడుమూత లివర్ (చంటి పిల్లల కడుపులో పిల్లల దుగ్గత) జబ్బుతో బాధపడుచూ (దానాపాయస్థితి యందున్నవాడు, అమ్మవారి "లివర్ క్యూరే" వ్యాధిని పూర్తిగా నివారించి, యీ బాలుని రక్షించినది. 36 సంవత్సరములపై గా యీ జబ్బుల నివారించుటలో ప్రసిద్ధిగాంచినది.
జమ్ముగారి లివర్ క్యూరే
అన్ని చోట్ల అమ్మబడును.
వి. జమ్ముల వెంకటరమణయ్య & సన్స్,
మైలవరము, కృష్ణాజిల్లా.
మద్రాసు: కిలపాకలో, బ్రాంచీలు: కలకత్తా, బొంబాయి, విశాఖపట్నం, తిరుచినాపల్లి, లక్నో, విజయవాడ.

గంటలపంచాంగం

స్వభాను సం॥ మార్గశిర్ష బ॥ తృతీయ 1943 సం॥ డిసెంబరు 14 మంగళవారం

మం॥ తృ రా 1-33 పుష్య రా 10-56 వర్జ్యం 9-57 ల 11-41.

బ॥ చవితి డిసెంబరు 15 బుధవారం

బు॥ చ రా 3 27 పుష్య రా 1-15 వర్జ్యం 7-48 ల 9-28 సు.



ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ మార్గశిర్ష బ॥ ద్వితీయ
సోమవారము

స్త్రీ లకళాశాల

పదమూడు ఆంధ్రమండలాల్లో ఎక్కడగానీ స్త్రీల ఉన్నత విద్యకు ఒక్కగానొక్క కళాశాలయైనా లేకపోవటం గొప్ప లోపంగానూ, ఆంధ్రదేశానికి తీరని కొరతగానూ ఆంధ్రులు చాలాకాలంగా భావిస్తూ వచ్చారు. ఉన్నత విద్య లోనూ, ముఖ్యంగా స్త్రీ విద్యావాప్తిలోనూ మన రాష్ట్రంలోని తక్కిన ప్రాంతాలకంటె, ఆంధ్రరాష్ట్రం వెనుకబడి వుండటానికి ఇదే ప్రధాన హేతువనటానికి సందేహంలేదు. ప్రథమతః గుంటూరు పురపాలకసంఘం వారి మహాదార్యంవల్లనూ, ఈ మాత్రమైనా రాష్ట్రప్రభుత్వం ఆంధ్రులయెడ తమ కర్తవ్యాన్ని గుర్తించటం చేతనూ, యావదాంధ్ర దేశానిగ్గా గుంటూరులో నేటికాస్త్రీ కళాశాల స్థాపితమైనందుకు సంతోషిస్తున్నాము.

స్త్రీ విద్యావ్యాప్తి అత్యవసరమన్న విషయంలో రెండు అభిప్రాయాలు వుండటానికే అవకాశంలేదు. ఒక విధంగా ఆలోచిస్తే పురుషులకంటె కూడ, ముఖ్యంగా స్త్రీలు విద్యావంతులు కావటమే అఖిలపక్షీయం. మొన్న స్త్రీలకళాశాలకు శంకుస్థాపనం చేస్తూ గవర్నరు సతీమణి "హోపుగారు వక్కాణించినట్టు 'ఒక బాలుడు విద్యనేర్చితే ఆ వొక్కడే విద్యావంతుడౌతాడు; ఒక బాలిక విద్యావంతురాలైన ఆ కుటుంబం యావత్తూ విద్యావంతు లౌతారు' అన్నమాటలో కొంత సత్యం లేకపోలేదు. ఎక్కువమంది స్త్రీలు విద్యావతులు అవకపోవడంచేతనే సంఘంయొక్క పురోగమనం ఇంత మందంగా వుంటున్నది. సంఘ దురాచారాలూ, మూఢ విశ్వాసాలూ, కుల మతాచార భేదభావాలూ, అజ్ఞానమూ, అచేతనత్వమూ ఈ మొదలైనవి సుప్రతికమూడుపాళ్లు స్త్రీలలో అవిద్య నశించిన కొద్దీ సమసిపోగలవు. అందుచేత సంఘ సంస్కరణా, జాతి సౌభ్యుదయం, విశేషించి స్త్రీ విద్యావ్యాప్తి మీదనే ఆధారపడివున్నదనటం అతిశయోక్తి కాదు. కాని, నేడు మన కళాశాలల్లో అనుసరించబడే విద్యావిధానం మన యువకులకుగాని, యువతులకుగాని ఈ విధంగా వుపకరిస్తున్నదా అన్న విషయం సంశయాస్పదం. అచిరకాలంలోనే భారత రాజకీయరంగంలో రాబోవు పరిణామంతోబాటు విద్యాసంస్కరణ కూడా తదనుగుణ్యంగా జరుగుతుందని మేము ఆశిస్తున్నాము. గుంటూరులో నెలకొల్పబడిన స్త్రీల కళాశాల నిర్వాహకులు ఈ పరమ ప్రయోజనాన్ని దృష్టిలో వుంచుకొని ఆతిసంచే అందుకు తగిన వునాదులు వేయాలని అభిలషిస్తున్నాము ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనెటు సభ్యురాలయిన శ్రీమతి బి. శామేశ్వరమ్మగారు మా ప్రతినిధితో చెప్పినట్టు కొత్తగా స్థాపించబడిన ఆంధ్రస్త్రీల కళాశాల ఇదివరకు దేశంలో ఏర్పడివుండే స్త్రీ కళాశాలలకు నకలుగా తయారైనంతమాత్రాన విశేష ప్రయోజనంవుండదు. పురుషులతోబాటు స్త్రీలు సమస్త విజ్ఞానాన్ని సముపార్జించవలసిన వారైనప్పటికీ, ప్రకృతి సిద్ధమూ, విలక్షణమూ ఐన ప్రత్యేక దైహిక, మానసిక ప్రవృత్తుల చేత స్త్రీలకు ప్రత్యేకవిద్యావిధానం అత్యవసరం. పురుషులవలెనే స్త్రీలనుకూడా గుమాస్తాపనులకు అర్హులుగా చేసే విద్యావిధానం, ఒకప్పుడేమైనా, ఈనాడు మాత్రం అపేక్షించ దగిందికాదు. గృహనిర్వహణమూ, శిశుసంరక్షణమూ, గృహవైద్యమూ, చేతిపనులూ, లలితకళలూ మొదలైనవి స్త్రీ విద్యావిధానంలో ప్రాధాన్యం వహించాలి. ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారులు ఇందుకు సుముఖులే కాబట్టి గుంటూరు స్త్రీలకళాశాల వారి శాఖలలో ప్రత్యేకతను గణించటానికి ఏవిధమైన అభ్యంతరమూవుండదని నమ్ముతున్నాము.

కళాశాల భవన నిర్మాణానిగ్గాను మద్రాసుప్రభుత్వంవారు లక్ష రూపాయిలు రుణం యిచ్చారు. గుంటూరు పురపాలకసంఘంవారు కళాశాల నిర్వహణకు ఏటేటా రు 15 వేలు వెచ్చించటానికి సంకల్పించారు. వసతిగృహ నిర్మాణానికేమి, ఇతర విధాలైన అభివృద్ధివనులకేమి ఇంకా ఎంతోధనం కావలసివున్నది. ఆంధ్రదేశానికి ఏకైకమైన ఈకళాశాలను సర్వాంగ సంపన్నంగా చేయవలసిన భారం ఇకమీదట ప్రభుత్వంవారిపైనా, పడమూడుజిల్లాల ఆంధ్రమహాజనులపైనా వున్నది. ఆంధ్రదేశంలోని వదాన్యులు మహాత్కృష్టమైన ఈవుద్యమానికి నిండుమనస్సుతో సాయపడతారని ఆశిస్తున్నాము.

రోంనగరానికై యుద్ధారంభం

వ్యర్థమగు శత్రువు తిరుగుదాడులు

ప్లాకుహోం, డిశంబరు 12:—

ఇటలీలో ఫోంటైను బురదభూములపైపుకు మిత్రసేనలు దండెత్తుచున్నవి. గనుక రోమునగర ద్వారములకు మిత్రసేనలు పురోగమించుచున్నవని బర్లిను అధికారులు నేడు ఆదివారం రాత్రి వాల్టే రేడియోలో చెప్పిరి.

నేడు ఆ యుద్ధరంగంలో చేర్చబడిన పిరంగిదళము అసమానమైనది. రోమునగరమునకై యుద్ధం విజృంభించుచున్నదని జర్మను అధికారులు ప్రకటించారు.

వ్యర్థమగు తిరుగుదాడులు

లండను, డిశంబరు 12:—

కోస్తా ప్రాంతంలో బ్రిటిషు అష్టమ సైన్యం కొంచెం కొంచెంగా ముందంజ వేయుచునే యున్నది. వాతావరణ పరిస్థితి అనుకూలంగానే ఉన్నది. శత్రుసేనలు తీవ్రంగా ఎదిరించి తిరుగుదాడులు సాగించుచున్నవి, కాని ఆ తిరుగుదాడులు వ్యర్థమైనవి. శత్రువు వెనుకకు తరిమివేయబడెను.

రోమునగర ప్రాంతములోని ఒక విమానాశ్రయము మీదను, ఎమీలియా పరగణాలలోని కొన్ని రైలు మార్గముల మీదను, అర్నో అను రైలుస్టేషనుమీదను మిత్రవిమానాలు నిన్న బాంబులు వేసెను. బాంబులు వేయుటవల్ల చీటీవద్ద శత్రువుల మోటారు శకటములు కొన్ని ధ్వంసమైనవి. ఈ విమానదాడులలో ఒక శత్రువిమానం పడగొట్టబడెను. మిత్రవిమానంకూడా ఒకటి నష్టమైనది.

అమెరికను పంచమసైన్యంతోచేరి ఇటాలియను సైనికులు కొందరు పోరాడుతున్నారు. కాని వారు యుద్ధాలతో విసిగిపోయిన వారివలె నున్నారు. శౌర్యంగా పోరాడుట లేదు.

మిగ్నానో అను పట్టణమును జర్మనులు ఖాళీచేసారుగాని దానిని మిత్రసేనలు ఆక్రమించినట్లుగా మిత్రమండలి ఇంకా ప్రకటించలేదు. ఇటాలియను యుద్ధరంగములో జర్మను విలేఖరియైన కార్ల్ ప్రాగ్నరు గారు మిగ్నానో పట్టణమును జర్మనులు ఖాళీచేసినట్లుగా గ్రువ పరిలిరని జర్మను వార్తాసంఘము నేడు ప్రకటించెను.

రష్యాయుద్ధం

దారుడమగు దాడికి జర్మను సన్నాహాలు

రష్యనుల శీతకాల విజృంభణకు ఎదురెత్తు

సోవియటు విజయాలు

మాస్కో, డిశంబరు 12:—

చిగ్రినుపట్టణము రష్యనుసేనల వశమైనదని అధికారికరీత్యా రష్యను ప్రభుత్వం నేడు ప్రకటించెను.

రష్యనుసేన క్రివోగ్రాడుమీదకు పెద్దకుండయాత్ర సాగించుచున్నది. ఈరష్యను సేనను ఎదిరించుటకు జర్మనులు తీవ్రంగా పోరాడుచున్నారు. క్రమేంచెస్కుకు వైరృతగా యీపోరాటం జరుగుచున్నది. టాంసుకు, ఫిరంగులు మొదలైన ఆయుధసాధనములను జర్మనులు విరివిగా ఉపయోగిస్తున్నారు. కీవునగరమునకు పడమరగా, జర్మనులు చాలా కొత్తసేనలను టాంకుదళములను తీసికొనివచ్చుచున్నారు. కాని జర్మను సైనికులకు కలుగుచున్న నష్టము అపారముగానున్నది.

నోవోగ్రోడ్కా రష్యనువశమైనది

డిసెంబరు 11 తేదీని క్రివోగ్రాడు వైపుగా పోవుచుండిన రష్యనుసేన, ఒకజిల్లా ప్రాంతానికి ముఖ్యపట్టణమైన నోవోగ్రాడ్కాను పట్టుకొనెను. అచట తురికొన్ని గ్రామాలుకూడా రష్యనులవశమైనవి. మాలినకు దక్షిణంగాను వైరృతిగాను ఉన్న ప్రాంతంలో శత్రువుల టాంకుదళములతో రష్యనులు తీవ్రంగా యుద్ధంచేస్తున్నారు. డిసెంబరు 10 తేదిని ఆన్నిరంగములలోను 136 జర్మనుటాంకులున్ను 14 జర్మనువిమానములున్ను ధ్వంసమైనవి.

నోవోగ్రోడ్కా అనుపట్టణము క్రివోగ్రాడుకు ఆగ్నేయంగా 18 మైళ్లదూరంలోవుంది. న్మెంకాకు ఆగ్నేయంగా 10 మైళ్లదూరంలో ఉన్న కాశర్నాయా అనే రైలుస్టేషనును కూడ రష్యనులు పట్టుకొన్నారు.

చెర్కాసీ ప్రాంతంలో పోరాటము

చెర్కాసీ రైలుస్టేషను చుట్టునున్న తీవ్రపోరాటం జరిగినదనియు, రష్యనుసేనలు ముందుకు పొచ్చుకొనివచ్చినవనియు నేడు ఆదివారం రాత్రి జర్మనులే రేడియో ప్రకటించెను. అపట్టణములోని యితరభాగములలో కూడా తీవ్రపోరాటం జరిగెననియు, రష్యనులు ముందుకు పోయిరనియు జర్మనులు ప్రకటించిరి.

నాజీలు క్రొత్తసేనలను పంపుచున్నారు

అంకారా, డిశంబరు 12:—

గత 15 దినములలోను పోలెండుద్వారా రష్యాకు జర్మనులు కొత్తసేనలను అత్యధికముగా పంపుచున్నారని టర్కీలో అంకారా నగరమందు వార్తలు తెలియవచ్చినవి. ఈ శీతకాలములో రష్యనుసేన విజృంభించుటకు ప్రాన్యమే జర్మనులు తమ బలమునంతయు మూటి దెబ్బకొట్టవలెననే ఉద్దేశముతో క్రొత్తసేనలతో పోరాటం తీవ్రంచేస్తున్నారు నవంబరు మాసాంతమునుండియు అనేక రైలుబండ్లు జర్మను సేనలతోనిండి పోలెండు దేశంగుండా తూర్పుగా పోవుచున్నవి. గాలీసియానుంచి లోవుకుపోయే రైలుమార్గం వెంబడి ఇతర ప్రజాసామాన్య రహదారి మీదత్తూ నిలిపివేయబడినది. జర్మను పటాలములే ఆ రైలుమార్గముమీద పోవుచున్నవి.

నాయకుల విడుదల

ఆరునెలలకుమించి నిర్బంధమున ఉంచరు

డిఫెన్సురూల్సు సవరింపబడును

మదరాసు, డిశంబరు 13:—

నిరపాయకరమగు డిటెన్యూలను అవసరమయిన వారిని విడుదల చేయుటగూర్చి కేంద్ర ప్రభుత్వమునకు రాష్ట్రప్రభుత్వములకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవని తెలియుచున్నది. ఇందునిమిత్తం వివిధ జయిళ్లలోనున్న డిటెన్యూల విడుదలగూర్చి ఇండియా ప్రభుత్వం వారు ఆలోచించుచున్నారు. మధ్యరాష్ట్రములందున్న మదరాసు రైదీలను విడుదల చేయుటలో తిరిగి మదరాసు జెయిళ్లకు మార్చుటలో జరుగకపోదు.

అనుమానం గలవారిని మొదట ఆరునెలల వరకు నిర్బంధమునందుంచి, అంతకన్న యెక్కువకాలము నిర్బంధమునందుంచుట అవసరమని తోచినచో నేరములారోపించి, కోర్టులలో విచారణ చేయుటగూర్చి కేంద్ర ప్రభుత్వంవారు రాష్ట్రప్రభుత్వములతో సంప్రదించునని తెలియుచున్నది. ఇందుకనుగుణముగ డిఫెన్సురూల్సు సవరించబడును.

రష్యా - జెక్ సంధి

లండను, డిశంబరు 12:—

సోవియటు రష్యా జెకోస్లోవాకియాలకు మధ్య జరిగిన ఒడంబడికపై రాజ్యద్వయ ప్రతినిధుల సంతకాలు రష్యా ప్రభుత్వభవనంలో జరిగినవి.

"అమెరికా పోతే గాని ఇండియా చిక్కు వీడదు"

ఒక బ్రిటిషు కార్మికసంఘ ప్రతిపాదన

లండను, డిసెంబరు 12:—

ఇండియా పరిస్థితిని ప్రభుత్వం చక్కబరచలేక పోయినందువల్ల, ఇంగ్లాండులో ఇండియా ప్రశ్నవలన ఒక రాజకీయ గాలి దుమారం లేగనున్నది. 'రేనాల్డ్స్' వారపత్రిక రాజకీయవిలేఖరి కథనానుసారం బ్రిటిషు రైల్వే కార్మికసంఘం, అమెరికా ఇండియా మంత్రిత్వంనుంచి వైదొలగడం భారతసమస్యాపరిష్కారానికి ప్రాతిపదికగా వుండవలెనని తీర్మానించింది.

తీర్మానం ప్రతులు ప్రధానమంత్రికి అందజేయబడింది. రైల్వేపనివారలసంఘం బ్రిటిష్ కార్మిక సంస్థలలో కెల్ల గొప్పది. బ్రిటిష్ అఖిల కార్మికసంఘకూటమి కార్యవర్గం ఈ విషయం ఇక ఆలోచించక తప్పదట.

భారతదేశపు పరిస్థితులనుగురించి ఘోరమైనవార్తలు అమెరికాకు వినిపిస్తున్నవి.

ధాన్యంధరల నిర్ణయం

1-వ పేజీ తరువాయి

గరిష్ఠధరల నిర్ణయము

భారతదేశమునందలి అన్ని రాష్ట్రములందును ఒక్కగోధుమలకు మాత్రమేగాక, అన్ని ముఖ్య ఆహారధాన్యములకు గరిష్ఠ ధరలను నిర్ణయింపవలసియున్నారు. రాబీ గోధుమధర, రాబోవు రాబీపంట మార్కెటులోనికి వచ్చు సమయమున నిర్ణయింపబడును. పంజాబు, రయితులకు నష్టము కలుగకుండ చేయుధరలను నిర్ణయించుట కేంద్రప్రభుత్వమువారి ఉద్దేశ్యమైయున్నది. ప్రజల ఉపయోగమునకు కావలసిన వస్తువులను సమృద్ధిగా సరఫరాచేసి, వానిధరలు గూడ చాలవరకు తగ్గించెదమని ఇండియా ప్రభుత్వమువారు వాగ్దానము గావించియున్నారు. కేంద్ర ప్రభుత్వమువారితోను, యితర రాష్ట్రములతోను సమాలోచనలు జరిపి నిర్ణయములు చేయుగానే గరిష్ఠధరలు ప్రకటింపబడును.

సరియైన యేర్పాట్లు జరుగగానే రాష్ట్రమునందలి ప్రధాన నగరములలో రేషనింగు పథకము చేయుటకుగూడ పంజాబు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. రేషనింగు విధానమును జయప్రదము గావించుట కందరు తోడ్పడవలెనని కోరుచున్నాము.

పంజాబుప్రధాని ప్రకటన

పంజాబుప్రధాని ఈ క్రింది ప్రకటన గావించెను:—

ధరల కంట్రోలును రేషనింగును మేము యిదివరకటి తీవ్రముగా ప్రతిఘటించియుంటిమి. ధాన్యం కొల్లగానున్న ప్రాంతములో నిట్టి పద్ధతులు నవలంబించుటవల్ల పరిపాలనా సంబంధమగు యిబ్బందులు, ప్రజలకు అనవసరమగు యిబ్బందులు కలుగునని తలచితిమి. మా ప్రతిఘటనకు ఇంతకంటె ముఖ్యమైన కారణముగూడ కలదు. అదియేదన, వ్యవసాయమునకు కావలసిన వస్తువుల ధరలను కంట్రోలు చేయకుండ, వ్యవసాయకులు పండించు ధాన్యపుధరను కంట్రోలు చేయుటవలన రయితులకు అన్యాయము జరుగును. ఈ విషయము అనుభవపూర్వకముగా తెలియవచ్చెను. రయితులకు కావలసిన వస్తువుల ధరలు విపరీతముగా నుండుటచేతను, ధాన్యపు ధరలను తగ్గించు యత్నములు జరుగుటచేతను రయితులకు నష్టము కలిగెను. ధరలను అసలు కంట్రోలు చేయరాదని మేము చెప్పలేదు. రయితులకు కావలసిన వస్తువుల ధరలు తగ్గించునంతవరకు, ఈ వస్తువులు తగినంతగా దొరకనంతవరకు ధరలను కంట్రోలు చేయుట అన్యాయమని మేము తలచితిమి ఈవిషయమును నేను గత పంజాబు ఎసెంబ్లీలో స్పష్టము చేసియుంటిని.

మారు సూచనలు

ఇదివరకు రాజప్రతినిధితోను, ఇండియా ప్రభుత్వ అధికారులతోను సంప్రదింపులు జరిగినప్పుడు మేము కొన్ని మారు సూచనలు గావించితిమి. కాని అవి ఇండియా ప్రభుత్వమువారికి అంగీకారముగా లేకుండెను. ఆహార సమస్యను పరిష్కరించుటకు మాప్లానులు యెక్కువ సమర్థమైనవని తలచుచున్నాము. ఏవనగా, ఇండియా ప్రభుత్వమువారి ప్లానును అంగీకరించుటకు మేము నిశ్చయించితిమి. కాని రైతులు గృహములనిల్వలను స్వాధీనము చేసికొనుటకు మేమెంతమాత్రము అంగీకరింపజాలమని స్పష్టముగా చెప్పితిమి. ఇట్లుచేయుచో స్వాతంత్ర్య పోరాటమున ప్రాణము లర్పించుచున్నవారి కుటుంబములకు చాలా నష్టకష్టములు కలుగును. రాష్ట్రీయప్రభుత్వములను, కేంద్ర ప్రభుత్వమును తమపద్ధతే మంచిదని తలచుచుండుటచేతను, యుద్ధములో జయించుటకు తేవ. నింపుధరల కంట్రోలు అవసరమని మిత్రమండలివారు తలచుచుండుటచేతను మేము ఇండియా ప్రభుత్వ సూచన నంగీకరించితిమి. రాబోవు రాబీపంటవరకు గోధుమల ధరలను కంట్రోలు చేయకుండుటకును రయితుకు కావలసిన వస్తువులు పుష్కలముగా సరఫరాచేసి వానిధరను తగ్గించుటకుగూడ ఇండియా ప్రభుత్వమువారు వాగ్దానముచేసిరి.

త్వరలో టర్కీ యుద్ధం ప్రకటించును

న్యూయార్కు టైమ్సు విలేఖరి బ్రాడ్‌కాస్టు

న్యూయార్కు, డిసెంబరు 13:—

టర్కీవారు యుద్ధము ప్రకటించుటకు సన్నాహములు కొలది వారములలోనే ప్రారంభమగు ననియు, రాబోవు వసంతకాల ప్రారంభమున యుద్ధ ప్రకటన జరుగుననియు నేటి గాత్రి న్యూయార్కు టైమ్సు విలేఖరి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసములో తెలిపెను. చాలా రహస్య మార్గములద్వారా తనకీ విషయము తెలియవచ్చెననియు, కొద్దిరోజులలో టర్కీ సైన్యాధిపతులలో ముఖ్యమార్పు జరుగుననియు, యుద్ధములో చేరుటకు అనుకూలమగునన్న యిద్దరు సైన్యాధిపతులు ముఖ్యస్థానములలో నియమింపబడుదురనియు నాయన చెప్పెను.

మదరాసు వరదబాధితులకు గుజరాతిమండలి సహాయం

మదరాసు, డిశంబరు 13:—

ఇటీవల మదరాసులో వరదలవల్ల నిరాధారులైన జనులకు సుమారు 800 పురుషులు స్త్రీలు పిల్లలకు యీ దినం ఉదయమున చింతాద్రిపేట 24 వ డివిజనులో గుజరాతి మండలివారు 3200 గజముల బట్టలు పంచిపెట్టిరి. మేయరు డా॥ పట్టాభి నియమించిన శ్రీ కె. వెంకటస్వామి నాయుడు, శ్రీ వి. చక్రవర్తిచెట్టి, గుజరాతిమండలి మేయరు శ్రీ మోహనలాలు మెహతాగార్లు వాటిని పంచిపెట్టిరి.

చింతాద్రిపేట 25 వ డివిజనులో రాబోవు 19 వ తేదీ ఆదివారం యింతకన్న ఎక్కువపరిమాణమున బట్టలను యీ మండలివారు పంచెదరు.

ఇటాలిలోపోరాడుచున్న భారతీయులు

లలనను, డిసెంబరు 13:—

ఇటలీలో మిత్రసేనలయందు చేరి పోరాడుచున్న భారతీయసైన్యం, ప్రజాపట్టణమును పట్టుకొని, హెరోనదిని దాటి ముందుకుపోయెను. వెనకకు పారిపోవుచున్న జర్మనులు వంతెనలను ధ్వంసము చేయవలెనని ప్రయత్నించిరి. కాని పురోగాములై కదలుచున్న యీ భారతీయ పటాలము వంతెనలు ధ్వంసము జరుగకుండా అటంకపరచిరి. ఈ భారతీయ సైన్యం గతవారాలమండియు ఇటలీలో చాలా ధైర్యసాహసములతో పోరాడుచున్నది. యుద్ధరంగంలో రమారమి 50 మైళ్లు ముందుకు పోగల్గిరి. వీరు చాలా సమర్థులైన సర్వీసుగల శూరులు, గూర్కాలు, పంజాబీలు ఎక్కువ కష్టమైన రంగములలో ముందంజ వేస్తున్నారు. సాపర్లు మైనర్లు కూడ వంతెనలను నిర్మిస్తున్నారు.

సం॥ రా॥లలో ధరల కంట్రోలు

ఢిల్లీ, డిశంబరు 12:—

ఇండియా ప్రభుత్వము యొక్కయు, ఇతర రాష్ట్రాలు ప్రభుత్వముల యొక్కయు వైఖరి అనుసరించి 1944 సం॥ ప్రారంభము నుండియు సం॥ రా॥ల ప్రభుత్వమువారు అన్ని ముఖ్య ఆహారధాన్యముల ధరలను శాసన పూర్వకముగా కంట్రోలు చేసెదరని నమ్మకముగా తెలియుచున్నది.

సర్ ఎస్. రాధాకృష్ణను గారి ప్రసంగం

1-వ పేజీ తరువాయి

మాయిషీ పనికి నియమించుట యుక్తముగా నుండగలదాయనే విషయమును యీ బోర్డువారే నిర్ణయించవలెను.

దేశభాషలో కాలేజీ చదువు

కాలేజీ చదువును కూడా (వివిధశాస్త్రములయందు) దేశభాషలోనే నేర్పవలెనను విషయమై ఉస్మానియా విశ్వవిద్యాలయము శ్రద్ధవహించి ఉర్దూలో నేర్పుటకు ప్రారంభించినది. రాబోవు వసంతకాల ప్రారంభమున యుద్ధ ప్రకటన జరుగుననియు నేటి గాత్రి న్యూయార్కు టైమ్సు విలేఖరి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసములో తెలిపెను. చాలా రహస్య మార్గములద్వారా తనకీ విషయము తెలియవచ్చెననియు, కొద్దిరోజులలో టర్కీ సైన్యాధిపతులలో ముఖ్యమార్పు జరుగుననియు, యుద్ధములో చేరుటకు అనుకూలమగునన్న యిద్దరు సైన్యాధిపతులు ముఖ్యస్థానములలో నియమింపబడుదురనియు నాయన చెప్పెను.

మదరాసు వరదబాధితులకు గుజరాతిమండలి సహాయం

మదరాసు, డిశంబరు 13:—

ఇటీవల మదరాసులో వరదలవల్ల నిరాధారులైన జనులకు సుమారు 800 పురుషులు స్త్రీలు పిల్లలకు యీ దినం ఉదయమున చింతాద్రిపేట 24 వ డివిజనులో గుజరాతి మండలివారు 3200 గజముల బట్టలు పంచిపెట్టిరి. మేయరు డా॥ పట్టాభి నియమించిన శ్రీ కె. వెంకటస్వామి నాయుడు, శ్రీ వి. చక్రవర్తిచెట్టి, గుజరాతిమండలి మేయరు శ్రీ మోహనలాలు మెహతాగార్లు వాటిని పంచిపెట్టిరి.

చింతాద్రిపేట 25 వ డివిజనులో రాబోవు 19 వ తేదీ ఆదివారం యింతకన్న ఎక్కువపరిమాణమున బట్టలను యీ మండలివారు పంచెదరు.

ఇటాలిలోపోరాడుచున్న భారతీయులు

లలనను, డిసెంబరు 13:—

ఇటలీలో మిత్రసేనలయందు చేరి పోరాడుచున్న భారతీయసైన్యం, ప్రజాపట్టణమును పట్టుకొని, హెరోనదిని దాటి ముందుకుపోయెను. వెనకకు పారిపోవుచున్న జర్మనులు వంతెనలను ధ్వంసము చేయవలెనని ప్రయత్నించిరి. కాని పురోగాములై కదలుచున్న యీ భారతీయ పటాలము వంతెనలు ధ్వంసము జరుగకుండా అటంకపరచిరి. ఈ భారతీయ సైన్యం గతవారాలమండియు ఇటలీలో చాలా ధైర్యసాహసములతో పోరాడుచున్నది. యుద్ధరంగంలో రమారమి 50 మైళ్లు ముందుకు పోగల్గిరి. వీరు చాలా సమర్థులైన సర్వీసుగల శూరులు, గూర్కాలు, పంజాబీలు ఎక్కువ కష్టమైన రంగములలో ముందంజ వేస్తున్నారు. సాపర్లు మైనర్లు కూడ వంతెనలను నిర్మిస్తున్నారు.

సం॥ రా॥లలో ధరల కంట్రోలు

ఢిల్లీ, డిశంబరు 12:—

ఇండియా ప్రభుత్వము యొక్కయు, ఇతర రాష్ట్రాలు ప్రభుత్వముల యొక్కయు వైఖరి అనుసరించి 1944 సం॥ ప్రారంభము నుండియు సం॥ రా॥ల ప్రభుత్వమువారు అన్ని ముఖ్య ఆహారధాన్యముల ధరలను శాసన పూర్వకముగా కంట్రోలు చేసెదరని నమ్మకముగా తెలియుచున్నది.

కార్బోలో
బాల సంరక్షణి



నిద్రలను కలుగు మలబద్ధకము, దద్దుర్లు, పురుగులు, వాపు, జ్వరము, యీర్పులు, వేగిరంగా లోగడలను నివారించునట్టిది. నంతోత్పత్తిని ముమ్మరముగా చేయుచున్నది. నిద్రలను కలుపుతుంది. ధర అణా 1 అర్ధరూపాయ.
పుష్టిదాయక—ది పుష్టికర వెంకట్ ఆర్క్ ఇండియా రసాయనిక్స్. 250. మద్రాసు
ప్రోప్రైటర్లు:—బాబా అండు కంపెనీ, మద్రాసు
ఇతర యీళ్ళలో అన్ని మందులందును దొరకును.

డైరీరక్షణకు చేయవలయు పదివిధులు

చిన్న నష్టములు కలుగకుండా చూడుడు—
